

కోదాడ టౌన్ : పబ్లిక్ క్లబ్‌లో గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న పబ్లిక్ క్లబ్ సభ్యులు



పాలకవీడు : గుడుగుంట్లపాలెం గ్రామంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి



మునగాల : మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ బిందు

# మహాత్ముడికి నివాళి

● జిల్లావ్యాప్తంగా ఘనంగా గాంధీజీ జయంతి ● నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని జిల్లావ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరూవాడ, కార్యాలయాల్లో ఆయన చిత్రపటాలకు అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ సేవలను కొనియాడారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా నేటి తరం నడుచుకోవాలని సూచించారు.

– నమస్తే తెలంగాణ న్యూస్ నెట్‌వర్క్, అక్టోబర్ 2



నేరేడుచర్ల మున్సిపాలిటీలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ జయబాబు, డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి



నడిగూడెం : మండల పరిషత్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ జ్యోతీమధుబాబు



హుజూర్‌నగర్‌లో మున్సిపల్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ వెంకటేశ్వర్లు



అర్వపల్లి : గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ మన్నె రేణుక



మద్దిరాల : మండల పరిషత్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ ఉపేంద్రావెంకన్న



కోదాడ రూరల్ : గణపవరంలో గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సర్పంచ్ శ్రీవిజయ



చిలుకూరు : చిలుకూరు గ్రంథాలయంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తిరుమలగిరి : వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులరిసున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రవంతీసతీశ్



మోతె : బీక్యాతండాలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ బానోతు ఝాన్సీబాబూనాయక్



నూతనకల్ : తాసీల్దార్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిసున్న ఎంపీపీ కళావతీసంజీవరెడ్డి



మఠంపల్లి : గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్య వైశ్య సంఘం నాయకులు



గరిడేపల్లి : స్థానిక గ్రామ పంచాయతీలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ సీతారాంరెడ్డి



గాంధీజీ జయంతి సందర్భంగా హుజూర్‌నగర్ సబ్‌జైల్‌లో నిర్వహించిన విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జిశ్యాంకుమార్

## మట్టపల్లిలో శాస్త్రోక్తంగా నిత్యారాధనలు

మఠంపల్లి, అక్టోబర్ 2 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో హరిహరులకు నిత్యారాధనలను అర్చకులు సోమవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించి కల్యాణతంతు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి విజయ్‌కుమార్, ఈఓ నవీన్, అర్చకులు పాల్గొన్నారు.



కల్యాణతంతు జరిపిస్తున్న అర్చకులు

# అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం

● దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి, అక్టోబర్ 2 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఘనిపల్లి గ్రామంలో మన ఊరు- మన ప్రభుత్వం- మన పథకాలు కార్యక్రమంలో భాగంగా రూ.80 లక్షలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సాగు, తాగునీటితో పాటు రైతు సంక్షేమం కోసం రైతు బీమా, రైతు బంధు, ధాన్యానికి మద్దతు ధర అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం పల్లె దవాఖానలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, సర్పంచ్ అంజిరెడ్డి, నాయకులు ముచ్చర్ల ఏడుకొండల్, రంగారెడ్డి, లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మండలంలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ శంకుస్థాపన చేశారు. రూ. 2.72 కోట్లలో గుడిపల్లి –సూరేపల్లి రోడ్డు, రూ.1.20 కోట్లతో వద్దిపట్ల–గడ్డమీది తండా రోడ్డు, రూ. 1.64 కోట్లతో రంగారెడ్డిగూడెం –కోదండాపురం రోడ్డు, రూ. 8.77 కోట్లతో ఘనపురం స్టేజీ నుంచి మొసంగి వరకు బీటీ రెన్యూవల్, రూ. 1.60 కేశనంనేనిపల్లి నుంచి గుడిపల్లి వరకు రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్